No. of Printed Pages : **4**

700255 **6212**

*Register Number*

# Language - Part I - TELUGU - Paper II

## (Prose, Drama, Appreciation of Poem and Translation)

Time Allowed : 3 Hours ] [ Maximum Marks : 80

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) వ్రాయటానికి నలుపు లేక నీలి ఇంకు ఉపయోగించండి.,

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను స్వీయ పద్ధతిలో వ్రాయవలెను.

I. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** పది పంక్తులకు మించని జవాబులు వ్రాయుము. 3x4=12
Answer **any three** of the following questions not exceeding ten lines.

1. ఒంటె సింహము వద్ద మంత్రిగా చేరిన విధమును వివరింపుము.

2. నీటి కాలుష్యం గూర్చి క్లుప్తముగా వివరించుము.

3. రాజకీయ తాత్త్విక కర్మయోధులకు కృష్ణాపత్రిక చేసిన దోహదమెట్టిది ?

4. స్థానం వారి మౌనవ్రతమును గూర్చి తెలుపుము.

5. చిలుక తన తండ్రి పరిస్థితి ఎట్టిదని తెల్పెను ?

II. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** పది పంక్తులలో జవాబులు వ్రాయుము. 3x4=12
Answer **any three** of the following questions in ten lines.

6. చరిత్ర, సంస్కృతి చరిత్ర – వివరింపుము.

7. దేశిరచనల గూర్చి వ్రాయుము.

8. వేటకు సంబంధించిన సామెతలు పేర్కొనుము.

[ Turn over

9. రామదాసు కారాగార బద్ధుడగుటకు కారణము, విముక్తుడైన విధమెట్టిది ?

10. ధ్వని కాలుష్యం గూర్చి తెలుపుము.

III. ఈ క్రింది వానిలో **ఒకదానిని** గురించి ఇరువది పంక్తులలో జవాబు వ్రాయుము.
Answer **any one** of the following in twenty lines. 1x6=6

11. జాలరులు, నావికులు, వర్తకులకు సంబంధించిన సామెతలను పేర్కొనుము.

12. వైశంపాయనుని వృత్తాంతము (చిలుక చెప్పిన కథ)

IV. ఈ క్రింది వానిలో **ఏదేని ఒకదానికి** రెండు పుటలు మించని జవాబు వ్రాయుము.
Answer **any one** of the following questions not exceeding two pages.

13. మీ నాటకములోని ప్రథమాంక కథా సారాంశమును వివరించునది. 1x10=10

**లేదా**

ప్రతిజ్ఞా యౌగంధరాయణమాధారముగా నాంది, ప్రస్తావనలను ప్రతిపాదించిన విధమెట్టిది ?

14. మీ నాటకములోని తృతీయాంక ప్రాధాన్యమును వివరించునది. 1x10=10

**లేదా**

వత్సరాజు పాత్రను చిత్రించుము.

V. ఈ క్రింది పద్యమును చదివి, అర్థము చేసికొని, అందలి భావమును వ్రాసి, అది ఏ పద్యపాదమో తెలిపి, దానిలో ఏ అలంకారమున్నది మొదలగు విశేషాంశములను వివరించుచూ భావ సౌందర్యమును వ్రాయుము. 1x10=10

15. మచ్చిక లేని చోట, ననుమానము వచ్చినచోట, మొండుగాన్
కుచ్చితులున్నచోట, గుణకోవిదులుండనిచోట, విద్యకున్
మెచ్చనిచోట, రాజు కరుణింపని చోట, వివేకులున్న చో
నచ్చట మోసమండ్రు సుగుణాకర పెమ్మయ సింగధీమణీ !

**VI.** ఈ క్రింది వానిలో **ఏదేని మూడింటిని** ఆంధ్రీకరించుము :
Translate **any three** of the following : **3x2=6**

**16.** All that glitters are not gold.

**17.** Add fuel to fire.

**18.** Fair face needs no paint.

**19.** Tit for tat.

**20.** Knowledge is power.

**21.** Haste makes waste.

**VII.** ఈ క్రింది వానిలో **ఒకదానిని** గూర్చి పది పంక్తులలో నిజ జీవితమునకు సంబంధించిన విధముగా వ్రాయుము.

In the context to the topic in real life, answer **any one** of the following questions not exceeding 10 lines. **1x4=4**

**22.** (అ) దురాశ దుఃఖమునకు చేటు

(ఆ) నిదానమే ప్రధానము

(ఇ) పరాధికారము పైన వేసికొనరాదు.

**లేదా**

పరిసరాల పరిరక్షణా ప్రాధాన్యము.

**VIII.** ఈ క్రింది ప్రశ్నలకు తగిన విధముగా సమాధానములు వ్రాయుము.
Answer suitably for the following questions. **10x1=10**

**23.** కృష్ణారావు మహాత్ముని సాంతిసేనలో వీరసైనికుడైనాడు.
(అక్షర దోషములను సవరించి వ్రాయుము)

**24.** సింహము వద్ద ఒంటె మంత్రిగా చేరలేదు.
(వ్యతిరేకార్థము వచ్చునట్లు వ్రాయుము)

25. హైందవ నాగరికతకును పాశ్చాత్య నాగరికతకును భేదము గలదు
(విరామ చిహ్నములను గుర్తించుము)

26. దండముతో తప్పు దాసుని సరి
(వాక్యమును క్రమపద్ధతిలో వ్రాయుము)

27. గోపన్న రామాలయమును కట్టించెను.
(కర్మార్థక వాక్యముగా మార్చుము)

28. స్థానం వారు ఒక యాక్టరుగా తన ప్రతిభను చాటాడు.
(అన్యదేశ్య పదమును దేశ్యముగా మార్చుము)

29. రెక్కలమీద యీకలన్నీ సిథిలమై పోయాయి
(వాక్యములో విరుద్ధమైన అక్షరములను సవరించి వ్రాయుము)

30. శబ్ద కాలుష్యాన్ని డెసిబల్స్ అనే ప్రమాణాల్లో కొలుస్తారు.
(అన్యదేశ పదమును గుర్తించి వ్రాయుము)

31. సూర్యుడు చల్లని కిరణములు ప్రసరించును.
(స్వాభావిక పద్ధతిలో వ్రాయుము)

32. అడవిలో నున్న ప్రతి ప్రాణిని భయకంపితం చేసింది ఆ ధ్వని
(సంస్కృత పదములను గుర్తించుము)

-oOo-